India Justice Report | 2025

# భారతదేశంలోని 20.3 లక్షల మంది పోలీసు బలగంలో 1000 కంటే తక్కువ మందే మహిళా సీనియర్ అధికారులు ఉన్నారని 2025 ఇండియా జస్టిస్ రిపోర్ట్ వెల్లడి అగ్రస్థానంలో దక్షిణాది రాష్ట్రాలు, మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్న కర్ణాటక

*కొన్ని మెరుగుదలలు:*

- అన్ని పోలీస్ స్టేషన్లలో **78%** దాకా మహిళా హెల్ప్ డెస్క్‌లు ఉన్నాయి
- జిల్లా న్యాయవ్యవస్థలో మహిళల వాటా **38%**
- అన్ని జైళ్లలో **86%** జైళ్లు ఇప్పుడు వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాలను కలిగి ఉన్నాయి
- **2019** మరియు **2023** మధ్య చట్టపరమైన సహాయం కోసం తలసరి ఖర్చు దాదాపు రెట్టింపు అయి రూ. **6.46**కి చేరుకుంది

అయినప్పటికీ, ***జాతీయంగా, నిరంతర లోపాలు:***

- ఏ రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం కూడా పోలీసు వ్యవస్థలో మహిళలకు కేటాయించిన రిజర్వేషన్ కోటాలను అందుకోలేదు
- జిల్లా న్యాయవ్యవస్థలో ఎస్టీల వాటా **5%** మరియు ఎస్సీల వాటా **14%**
- పోలీసులలో ఎస్టీల వాటా **12%** మరియు ఎస్సీల వాటా **17%**
- పారాలీగల్ వాలంటీర్ల సంఖ్య రికార్డు స్థాయిలో కనిష్ట స్థాయికి చేరుకుంది; గత **5** సంవత్సరాలలో **38%** తగ్గుదల చోటు చేసుకుంది. దేశవ్యాప్తంగా జైళ్లలో **25** మంది మనస్తత్వవేత్తలు/మానసిక వైద్యులు మాత్రమే అందుబాటులో ఉన్నారు

**15 ఏప్రిల్, న్యూఢిల్లీ:** దేశంలో న్యాయం అందించడానికి సంబంధించి భారతదేశంలో రాష్ట్రాలకు ర్యాంకింగ్ అందించే ఏకైక నివేదిక అయిన 2025 ఇండియా జస్టిస్ రిపోర్ట్ (IJR) ఈరోజు ఆవిష్కరించబడింది. **భారత దేశంలోని 20.3 లక్షల మంది పోలీసు బలగంలో** సూపరింటెండెంట్లు, డైరెక్టర్ జనరల్స్ వంటి **సీనియర్ ర్యాంకుల్లో 1000 కంటే తక్కువ మంది మహిళా అధికారులు** ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. ఐపీఎస్ కాని అధికారులతో సహా, ఈ సంఖ్య 25,000 కంటే కొంచెం ఎక్కువ. నాన్- ఐపీఎస్ ర్యాంకుల్లోని మహిళా అధికారులు మొత్తం 3.1 లక్షల మంది ఉండగా కేవలం 8% మాత్రమే మహిళలు ఉన్నారు. 90% మంది మహిళలు పోలీసు కానిస్టేబుల్ విభాగంలోనే ఉన్నారు.

నిర్దేశిత కాలవ్యవధుల్లో వెలువడే ఒక ప్రత్యేక నివేదిక అయిన ఐజేఆర్ కర్ణాటకను మొత్తం మీద మొదటి స్థానంలో ఉంచింది. ఈ రాష్ట్రం 18 పెద్ద, మధ్య తరహా రాష్ట్రాలలో (ఒక్కొక్కటి కోటి కంటే ఎక్కువ జనాభాతో) అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. దీని తరువాత, 2022లో ఐదవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు రెండవ స్థానానికి చేరుకుంది. తెలంగాణ (2022 ర్యాంకింగ్: 3వ స్థానం), కేరళ (2022 ర్యాంకింగ్: 6వ స్థానం) వరుసగా ఆ తరువాతి స్థానాల్లో నిలిచాయి.

ఇతర రాష్ట్రాలతో పోల్చితే, నాలుగు మూలస్తంభాల మెరుగైన పనితీరు కారణంగా **ఐదు దక్షిణాది రాష్ట్రాలు** ర్యాంకింగ్స్‌లో ఆధిపత్యం సాధించాయి. **పోలీసు** (కాన్స్టాబులరీ మరియు ఆఫీసర్ స్థాయిలో) **మరియు జిల్లా న్యాయవ్యవస్థలో కుల కోటాలను (SC, ST, మరియు OBC) పూర్తి చేసిన ఏకైక రాష్ట్రం కర్ణాటక.** హైకోర్టు న్యాయమూర్తులకు సంబంధించి కేరళ అత్యల్ప ఖాళీలను కలిగి ఉంది. జైళ్లలో తమిళనాడు అత్యల్ప ఆక్యుపెన్సీ రేటుతో (77%, జాతీయ సగటు 131% తో పోలిస్తే) అత్యుత్తమంగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఇతర రాష్ట్రాలను, ముఖ్యంగా పోలీసుల విషయంలో, వరుసగా 1వ మరియు 2వ స్థానాల్లో ఉన్నాయి.

ఏడు చిన్న రాష్ట్రాలలో (ఒక్కొక్కటి కోటి కంటే తక్కువ జనాభా కలిగిన) సిక్కిం (2022 ర్యాంకింగ్: 1వ స్థానం) అగ్రస్థానంలో ఉంది. ఆ తరువాత హిమాచల్ ప్రదేశ్ (2022: 6వ స్థానం), మరియు అరుణాచల్ ప్రదేశ్ (2022: 2వ స్థానం) ఉన్నాయి. ఇతర రాష్ట్రాలలో, IJR 2022 మరియు 2025 మధ్య, **బిహార్ అత్యధిక మెరుగుదలను నమోదు చేసింది**. ఆ తరువాత ఛత్తీస్‌గఢ్, ఒడిశా ఉన్నాయి. ఇంప్రూవ్‌మెంట్ స్కోర్‌కార్డ్‌లో హరియాణా, తెలంగాణ, గుజరాత్‌తో సహా 7 ఇతర రాష్ట్రాల కంటే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ కూడా మెరుగ్గా పనిచేశాయి (చూడండి: <u>ఇన్ఫోగ్రాఫిక్స్‌లో ఇంప్రూవ్‌మెంట్ స్కోర్‌కార్డ్).</u>

**పోలీసు శాఖలో మహిళలు: వారు ఎక్కడ ఉన్నారు?**

- పోలీసు శాఖలో ఉన్న మొత్తం 2,42,835 మంది మహిళల్లో 960 మంది IPS ర్యాంకుల్లో ఉన్నారు (మొత్తం 7,450: DIG, DG, IG, AIGP, Adl SP, ADLSP / Dy.Com)
- 24, 322 మంది మహిళలు నాన్ - ఐపీఎస్ ర్యాంకుల్లో ఉన్నారు (మొత్తం 3,10,444: DySP, ఇన్‌స్పెక్టర్, SI మరియు ASI)
- 1003 మంది DySPలు మహిళలు (మొత్తం 11,406: DySPలు). మధ్యప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యలో DySPలు ఉన్నారు: 133.
- కానిస్టేబులరీలో 2, 17,553 మంది మహిళలు (మొత్తం 17, 24,312: హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు)

ఇండియా జస్టిస్ రిపోర్ట్ (IJR) ను మొదట టాటా ట్రస్ట్స్ ప్రారంభించింది, మొట్టమొదటి ర్యాంకింగ్ 2019 లో ప్రచురించబడింది. సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్, కామన్వెల్త్ హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్, DAKSH, TISS–Prayas, విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ, ఐజేఆర్ డేటా భాగస్వామి అయిన హౌ ఇండియా లివ్స్ వంటి భాగస్వాముల సహకారంతో ఇది ఈ నివేదిక నాల్గవ ఎడిషన్.
ఇండియా జస్టిస్ రిపోర్ట్ గురించి జస్టిస్ (రిటైర్డ్) మదన్ బి. లోకూర్ మాట్లాడుతూ, ‘‘ఒక వ్యక్తి వ్యవస్థతో ఎదు ర్కొనే మొదటి ఎన్‌కౌంటర్‌తోనే న్యాయం పొందడంలో శిక్షా ప్రక్రియ ప్రారంభమవుతుంది. న్యాయం అందించ డంలో ముందు వరుసలో ఉండే ఫ్రంట్‌లైన్ జస్టిస్ ప్రొవైడర్లు - పోలీస్ స్టేషన్లు, పారాలీగల్ వాలంటీర్లు, జిల్లా కోర్టులు - వంటి వారిని సరిగ్గా సమకూర్చడంలో, శిక్షణ ఇవ్వడంలో మనం విఫలమవడంతో, మనం ప్రజల నమ్మకాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాం. సమాన న్యాయం పట్ల మన నిబద్ధతను రూపొందించడానికి ఈ సంస్థలు ఉద్దేశించబడ్డాయి. మన మొత్తం న్యాయ చట్రం యొక్క బలం ఈ కీలకమైన మొదటి సంప్రదింపు అంశాలపై ఆధారపడి ఉంటుంది. వనరులపై తగినంత శ్రద్ధ పెట్టనందున మెరుగుదలలు చాలా తక్కువగా ఉన్నాయని ఇండియా జస్టిస్ రిపోర్ట్ నాల్గవ ఎడిషన్ ఎత్తి చూపింది. న్యాయం కోరుకునే వ్యక్తిపైనే భారం కొనసాగుతోంది, దానిని అందించడం రాజ్యం బాధ్యత కాదా’’ అని ప్రశ్నించారు.

‘‘భారతదేశం వందేళ్లుగా ప్రజాస్వామ్య, చట్టబద్ధమైన దేశంగా ముందుకు సాగుతున్నందున, సంస్కరించ బడిన న్యాయ వ్యవస్థ ద్వారా హామీ ఇవ్వబడకపోతే చట్టబద్ధమైన పాలన, సమాన హక్కుల వాగ్దానం శూ న్యంగా ఉంటుంది’’ అని **ఇండియా జస్టిస్ రిపోర్ట్ చీఫ్ ఎడిటర్ శ్రీమతి మాజా దారువాలా** అన్నారు. “సంస్కరణ ఐచ్ఛికం కాదు. ఇది అత్యవసరం. బాగా వనరులు కలిగి స్పందించే న్యాయ వ్యవస్థ అనేది రాజ్యాంగబద్ధమైన ఆవశ్యకత. దీనిని ప్రతి పౌరుడికి అందుబాటులో ఉన్న రోజువారీ వాస్తవికతగా చేయాలి” అని అన్నారు.

24 నెలల కఠోర పరిమాణాత్మక పరిశోధన ద్వారా, మునుపటి మూడు సందర్భాల్లో మాదిరిగానే ఐజేఆర్ 2025, తప్పనిసరి సేవలను సమర్థవంతంగా అందించడానికి **వాటి న్యాయ పంపిణీ నిర్మాణాల సామర్థ్యాలను గుర్తించడంలో** రాష్ట్రాల పనితీరును ట్రాక్ చేసింది. అధికారిక ప్రభుత్వ వనరుల నుండి తాజా అధికారిక గణాం కాల ఆధారంగా, ఇది న్యాయ పంపిణీ యొక్క **నాలుగు స్తంభాలు - పోలీసు, న్యాయవ్యవస్థ, జైళ్లు, చట్ట పరమైన సహాయం**- పై ఇతరత్రాగా వెలుగు లోకి రాని డేటాను ఒకచోట చేర్చింది. బడ్జెట్లు, మానవ వనరులు, పనిభారం, వైవిధ్యం, మౌలిక సదుపాయాలు, ధోరణుల (ఐదేళ్ల

కాలంలో మెరుగుపరచాలనే ఉద్దేశ్యం) ద్వారా రాష్ట్రం స్వయంగా ప్రకటించిన ప్రమాణాలను బట్టి విశ్లేషించారు. ఈ ఎడిషన్ 25 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ల సామర్థ్యాన్ని కూడా విడిగా అంచనా వేస్తుంది (మరిన్ని వివరాలకు SHRC సంక్షిప్త వివరణ చూడం డి) మరియు వైకల్యాలున్న వ్యక్తులకు మధ్యవర్తిత్వం, న్యాయం పొందడంపై వ్యాసాలను కలిగి ఉంటుంది.

**18** పెద్ద మరియు మధ్య తరహా రాష్ట్రాల ర్యాంకింగ్:

| రాష్ట్రం | ర్యాంక్ 2025 | ర్యాంక్ 2022 |
|---|---|---|
| కర్ణాటక | 1 | 1 |
| ఆంధ్రప్రదేశ్ | 2 | 5 |
| తెలంగాణ | 3 | 3 |
| కేరళ | 4 | 6 |
| తమిళనాడు | 5 | 2 |
| ఛత్తీస్‌గఢ్ | 6 | 9 |
| మధ్యప్రదేశ్ | 7 | 8 |
| ఒడిశా | 8 | 11 |
| పంజాబ్ | 9 | 10 |
| మహారాష్ట్ర | 10 | 12 |
| గుజరాత్ | 11 | 4 |
| హరియాణా | 12 | 13 |
| బిహార్ | 13 | 16 |
| రాజస్థాన్ | 14 | 15 |
| ఝార్ఖండ్ | 15 | 7 |
| ఉత్తరాఖండ్ | 16 | 14 |
| ఉత్తర ప్రదేశ్ | 17 | 18 |
| పశ్చిమ బెంగాల్ | 18 | 17 |

**ఏడు చిన్న రాష్ట్రాల ర్యాంకింగ్:**

| **రాష్ట్రం** | ర్యాంక్ 2025 | ర్యాంక్ 2022 |
|---|---|---|
| సిక్కిం | 1 | 1 |
| హిమాచల్ ప్రదేశ్ | 2 | 6 |
| అరుణాచల్ ప్రదేశ్ | 3 | 2 |
| త్రిపుర | 4 | 3 |
| మేఘాలయ | 5 | 4 |
| మిజోరం | 6 | 5 |
| గోవా | 7 | 7 |

*ప్రోత్సాహకరమైన మెరుగుదలలు, కానీ నిరంతర అంతరాలు:*

<u>ఖాళీలు:</u>
న్యాయవ్యవస్థ: 1.4 బిలియన్ల జనాభాకు, భారతదేశంలో 21,285 మంది న్యాయమూర్తులు లేదా ప్రతి **మిలియన్ జనాభాకు సుమారు 15 మంది న్యాయమూర్తులు** ఉన్నారు. ఇది 1987 లా కమిషన్ సిఫార్సు చేసిన ప్రతి మిలియన్ జనాభాకు 50 మంది న్యాయమూర్తుల కంటే గణనీయంగా తక్కువగా ఉంది. **హైకోర్టు న్యాయమూర్తులలో** 33% **మరియు జిల్లా న్యాయవ్యవస్థలో** 21% **ఖాళీలు ఉన్నాయి.** ఇది ముఖ్యంగా హైకోర్టులలో న్యాయమూర్తులకు చాలా ఎక్కువ పనిభారాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు, అలహాబాద్, మధ్యప్రదేశ్ హైకోర్టులలో, ప్రతి న్యాయమూర్తికి కేసుల లోడ్ 15,000 కేసులు. జాతీయంగా, జిల్లా కోర్టులలో, సగటు పనిభారం **ప్రతి న్యాయమూర్తికి** 2,200 **కేసులు**.

పోలీస్: **28% ఆఫీసర్ ఖాళీలు మరియు కానిస్టేబుళ్లలో** 21% **ఖాళీతో**, జాతీయ పోలీసు-జనాభా నిష్పత్తి 831. సూచించబడిన అంతర్జాతీయ ప్రమాణం లక్ష జనాభాకు 222 మంది పోలీసులు అయితే, భారతదేశంలో, **లక్ష జనాభాకు** 120 **మంది పోలీసు సిబ్బంది** మాత్రమే అందుబాటులో ఉన్నారు (వాస్తవ సంఖ్య ప్రకారం).

జైళ్లు: **ఆఫీసర్లలో** 28%, **క్యాడర్ స్టాఫ్‌లో 28% మరియు కరెక్షనల్ స్టాఫ్‌లో 44% ఖాళీలు ఉండటంతో**, జైలు సిబ్బందిలో అధిక ఖాళీలు ఆందోళన కలిగిస్తున్నాయి. **వైద్య అధికారులలో 43% ఖాళీలు ఉన్నాయి**. మోడల్ ప్రిజన్ మాన్యువల్ (2016) ఖైదీ-డాక్టర్ నిష్పత్తిని 300 మంది ఖైదీలకు **1** డాక్టర్‌గా బెంచ్‌మార్క్ చేస్తున్నప్పటికీ, భారతదేశ జాతీయ సగటు **ఒక్కో డాక్టర్‌కు 775 మంది ఖైదీలు**గా ఉంది. వాస్తవానికి, ఛత్తీస్‌గఢ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక పెద్ద రాష్ట్రాల్లో 1,000 మందికి పైగా ఖైదీలకు ఒక డాక్టర్ ఉన్నారు.

ఫోరెన్సిక్స్: ఫోరెన్సిక్స్‌లో, **అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది ఖాళీలు 47%**, మరియు **సైంటిఫిక్ సిబ్బంది ఖాళీలు 49%** ఉన్నాయి.

పారాలీగల్ వాలంటీర్లు లేదా PLVలు: 2019 మరియు 2024 మధ్య కమ్యూనిటీ ఆధారిత PLVల **సంఖ్య 38% తగ్గింది**. తమిళనాడు, రాజస్థాన్, పంజాబ్‌లలో అతిపెద్ద తగ్గుదల నమోదైంది. ఇప్పుడు, **లక్ష జనాభాకు 3 PLVలు** మాత్రమే ఉన్నారు. జాతీయంగా, శిక్షణ పొందిన 53,000 కంటే ఎక్కువ PLVలలో, **కేవలం మూడింట ఒక వంతు మాత్రమే వాస్తవానికి విధుల్లో ఉన్నారు**.

**<u>మౌలిక సదుపాయాలు:</u>**
**వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యాలతో ఉన్న జైళ్ల వాటా పెరుగుదల (86%), కోర్టు హాల్ కొరతలో స్వల్ప తగ్గుదల (14.5%), సిసిటివిలు ఉన్న పోలీస్ స్టేషన్లు (83%)**, ఒక్కో **జైలుకు లీగల్ సర్వీస్ క్లినిక్‌లు** వాటా మెరుగుదల (1,330 జైళ్లలో 1,215 క్లినిక్‌లు) వంటి కొన్ని మౌలిక సదుపాయాలలో మెరుగుదల ఉంది. **గ్రామాల్లో లీగల్ సర్వీస్ క్లినిక్**లు తగ్గాయి (2017లో ఒక్కో క్లినిక్‌కు 42 గ్రామాల నుండి 2024లో కేవలం 163కి). దేశవ్యాప్తం గా, జనవరి 2017 - జనవరి 2023 మధ్య, **గ్రామీణ పోలీస్ స్టేషన్లు** 735 తగ్గగా, **పట్టణ పోలీస్ స్టేషన్లు** 193 పెరిగాయి.
దేశవ్యాప్తంగా జైళ్లలో మౌలిక సదుపాయాల లోపాలు కనిపిస్తున్నాయి. భారతదేశంలోని జైళ్లు అధికంగా నిండి ఉన్నాయి, **జాతీయ సగటు ఆక్యుపెన్సీ రేటు 131% కంటే ఎక్కువ**. 2022 నాటికి, ఉత్తరప్రదేశ్‌లోని ప్రతి 3 జైళ్లలో 1 ఆక్యుపెన్సీ రేటు 250% కంటే ఎక్కువగా ఉంది. ప్రస్తుత రేటు ప్రకారం, భారతదేశ జైలు ఖైదీల జనాభా 2030 నాటికి 6.8 లక్షలకు చేరుకుంటుందని అంచనా వేయగా, ప్రస్తుత సామర్థ్యం ప్రకారం దాని జైలు సామర్థ్యం 5.15 లక్షలకు పెరిగే అవకాశం ఉంది.
**ఖైదీలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది (76%)** విచారణలో ఉన్నవారే. ఎక్కువ మంది విచా రణలో ఉన్న ఖైదీలు జైళ్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. 3-5 సంవత్సరాల మధ్య జైళ్లలో ఉన్న వారి వాటా 2012లో 3.4% నుండి 2022లో 6%కి దాదాపు రెట్టింపు అయింది. ఇంకా, 5

సంవత్సరాల కంటే ఎక్కువ కాలం జైలులో గడిపేవారు అదే కాలంలో మూడు రెట్లుగా, 0.8% నుండి 2.6%కి పెరిగారు.

**UTRCల పనితీరు**: 2019 - 2023 మధ్య డేటా రాష్ట్రాల వారీగా పనితీరులో గణనీయమైన వ్యత్యాసాలను వెల్లడిస్తుంది. దేశవ్యాప్తంగా దాదాపు 2.5 లక్షల మంది ఖైదీలను విడుదల చేయాలని కమిటీలు సిఫార్సు చేశాయి, విడుదల మధ్యగత (మీడియన్) రేటు 47 శాతం.

వైవిధ్యం:

**SC/ST/OBC: పోలీసులలో 59%** మంది ఎస్సీ, ఎస్టీ లేదా ఓబీసీ వర్గాలకు చెందినవారు. అయితే, ర్యాంకుల వారీగా అధిక వ్యత్యాసం ఉంది**. కానిస్టేబులరీలో 61%** మంది SC, ST లేదా OBC కుల వర్గాలకు చెందిన సిబ్బంది ఉండగా**, DySPల** వంటి సీనియర్ పదవులలో వారి వాటా **16%కి పడిపోయింది.**

**న్యాయమూర్తులు:** జిల్లా న్యాయవ్యవస్థలో, **న్యాయమూర్తులలో** 5% **మంది మాత్రమే ఎస్టీలకు చెందినవారు,** 14% **మంది ఎస్సీ లకు చెందినవారు.** 2018 నుండి నియమించబడిన 698 హైకోర్టు న్యాయమూర్తులలో, 37 **మంది న్యాయమూర్తులు మాత్రమే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందినవారు**.

**లింగం:** వైవిధ్యంపై మెరుగైన దృష్టితో, **పోలీసులలో మహిళల వాటా స్వల్పంగా 12%కి పెరిగింది**, అయితే, **ఆఫీసర్ స్థాయిలో**, **ఇది కేవలం** 8% **వద్ద స్తబ్దుగా** ఉంది. మొత్తం మహిళా పోలీసులలో 89% మంది **కాన్స్టాబులరీ పదవుల పరిధిలోకి** మాత్రమే వస్తారు.

**హైకోర్టులు (**14%) **మరియు సుప్రీంకోర్టు (**6%) **కంటే జిల్లా కోర్టులో (**38%) **మహిళా న్యాయమూర్తుల** వాటా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం**, 25 హైకోర్టులలో ఒకే ఒక మహిళా ప్రధాన న్యాయమూర్తి ఉన్నారు.**

న్యాయం కోసం బడ్జెట్లు:

**లీగల్ ఎయిడ్ పై తలసరి ఖర్చు రూ.**7 **కి చేరుకోవడంలో** ఇబ్బంది పడుతుండగా**, పోలీసులపై ఖర్చు** 6 **సంవత్సరాలలో** 55% **పెరిగింది**, **జాతీయ సగటు ఇప్పుడు రూ.**1300 **కి చేరుకుంది**. అయితే, శిక్షణపై ఖర్చు చాలా తక్కువగా ఉంది**, పోలీసు బడ్జెట్‌లో శిక్షణ బడ్జెట్ జాతీయ సగటు వాటా** 1.25% **వద్ద ఉంది.**

- **న్యాయ సహాయం:** న్యాయ సహాయం కోసం జాతీయ తలసరి ఖర్చు సంవత్సరానికి **రూ. 6.46** మాత్రమే.
- **జైళ్లు:** జైళ్లపై జాతీయ తలసరి ఖర్చు రూ.57. జాతీయ సగటు ఖైదీ ఖర్చు 2021-22లో రూ. 38,028 ఉండగా, 2022-23లో రూ. 44,110కి పెరిగింది. ఆంధ్రప్రదేశ్ ఖైదీపై అత్యధిక వార్షిక ఖర్చు రూ. 2,67,673గా నమోదు చేసింది.
- **న్యాయవ్యవస్థ:** న్యాయవ్యవస్థపై జాతీయ తలసరి వ్యయం **రూ. 182.** ఏ రాష్ట్రం తన మొత్తం వార్షిక వ్యయంలో ఒక శాతం కంటే ఎక్కువ న్యాయవ్యవస్థపై ఖర్చు చేయడం లేదు.
- **పోలీసులు:** పోలీసులపై జాతీయ తలసరి ఖర్చు **రూ. 1,275** - ఇది నాలుగు స్తంభాలలో అత్యధికం.

ఐజేఆర్ 2025 తక్షణ, ప్రాథమిక దిద్దుబాటులను పునరుద్ఘాటించింది. ఖాళీలను అత్యవసరంగా భర్తీ చేయడం మరియు ప్రాతినిధ్యం పెంచడం అవసరమని ఇది నొక్కి చెప్పింది. తిరిగి మార్చలేని మార్పును తీసుకురావ డానికి, న్యాయం అందించడం ఒక ముఖ్యమైన సేవగా గుర్తించాలని ఇది సూచించింది.

---------

**For further details, please contact:**

**Valay Singh**
India Justice Report (indiajusticereport.org)
E: valaysingh@gmail.com
M: 9717676026

**మూలాలు:**
1. పోలీసులు: పోలీస్ ఆర్గనైజేషన్ 2023, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డేటా
2. జైళ్లు: ప్రిజన్ స్టాటిస్టిక్స్ ఇండియా 2022, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో
3. న్యాయవ్యవస్థ: 2024 & 2025- నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (NJDG), కోర్టు వార్తలు, భారత సుప్రీంకోర్టు; eCourts సేవలు; వెబ్‌సైట్‌లు మరియు హైకోర్టుల వార్షిక నివేదికలు, న్యాయ శాఖ
4. న్యాయ సహాయం: 2024, నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నుండి గణాంకాలు

**అనుబంధం I:**

**మొత్తం జాతీయ ఫలితాలు: క్లుప్తంగా**

**ఖాళీలు:**

జాతీయ స్థాయిలో, న్యాయ వ్యవస్థలో ఖాళీలు:
- పోలీసులు: 21% (కానిస్టేబుళ్లు); 28% (ఆఫీసర్లు)
- జైళ్లు: 28% (ఆఫీసర్లు), 28% (కేడర్ సిబ్బంది), 44% (కరెక్షనల్ సిబ్బంది), 40% (వైద్య సిబ్బంది), 43% (వైద్య అధికారులు)
- న్యాయవ్యవస్థ: 33% (హైకోర్టు న్యాయమూర్తులు), 21% (జిల్లా కోర్టు న్యాయమూర్తులు), 27% (హైకోర్టు సిబ్బంది)
- న్యాయ సహాయం: 6% (DLSA కార్యదర్శి)

**మెరుగుదలలు:**
- పోలీసులు: బిహార్‌లో కాన్స్టాబులరీ 30% నుండి 23%కి, అధికారులలో కర్ణాటక 11% నుండి 1.2%కి
- • జైళ్లు: మధ్యప్రదేశ్‌లో వైద్య అధికారులలో 72% నుండి 31%కి, ఉత్తరప్రదేశ్‌లో అధికారులలో 36% నుండి 25%కి
- • న్యాయవ్యవస్థ: జిల్లా కోర్టు న్యాయమూర్తులలో పుదుచ్చేరి 58% నుండి 28%కి, మరియు హైకోర్టు న్యాయమూర్తులలో త్రిపురలో 40% నుండి సున్నాకి.
- • న్యాయ సహాయం: DLSA కార్యదర్శులు అరుణాచల్ ప్రదేశ్‌లో 100% నుండి సున్నాకి

**వైవిధ్యం**
- SC/ST/OBC ప్రాతినిధ్యం:
- • పోలీసులలో వాటా: OBC: 31%, SC: 17%, ST: 12%
- • న్యాయవ్యవస్థలో వాటా: OBC: 25.6%, SC: 14%, ST: 5%
- • పోలీసు అధికారులు మరియు కానిస్టేబులరీ రెండింటిలోనూ SC, ST మరియు OBC స్థానాలకు దాని కోటాను స్థిరంగా తీర్చిన ఏకైక రాష్ట్రం కర్ణాటక.

**న్యాయ వ్యవస్థలో మహిళలు: ఇండియా జస్టిస్ రిపోర్ట్ 5 సంవత్సరాలలో మార్పు**
- పోలీస్:
- పోలీసులలో మొత్తం మహిళల వాటా 2016లో 7.28% నుండి 2022లో 12.32%కి పెరిగింది.
- అదే కాలంలో, అధికారుల స్థాయిలో ఇది 5.5% నుండి 7.9%కి పెరిగింది
- 2022లో IPS ర్యాంకుల్లో మహిళల సంఖ్య: 960

- • 15 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు ఇప్పటికీ పోలీసులలో 10% కంటే తక్కువ మహిళలను కలిగి ఉన్నాయి

**న్యాయవ్యవస్థ:**

- జిల్లా న్యాయవ్యవస్థలో మొత్తం మహిళా న్యాయమూర్తుల వాటా 2017లో 30% నుండి 2025లో 38.3%కి పెరిగింది
- హైకోర్టు న్యాయమూర్తులలో పెరుగుదల 2018లో 11.4% నుండి 2025లో 14%కి పెరిగింది.

**చట్ట సహాయం:**

- ప్యానెల్ న్యాయవాదులలో మహిళల వాటా 2018లో 18% నుండి 2024లో 28%కి పెరిగింది
- మహిళా పారాలీగల్ వాలంటీర్ల వాటా 2019లో 36% నుండి 2024లో 42%కి పెరిగింది

**పనిభారం**

- **న్యాయవ్యవస్థ:**

పెండింగ్‌లో ఉన్న కేసులు: కర్ణాటక, మణిపూర్, మేఘాలయ, సిక్కిం, త్రిపుర మినహా, అన్ని హైకోర్టు లలో ఉన్న ప్రతి రెండు కేసుల్లో ఒకటి మూడు సంవత్సరాలకు పైగా పెండింగ్‌లో ఉంది. జిల్లా కోర్టు లలో, అండమాన్ & నికోబార్, అరుణాచల్ ప్రదేశ్, బిహార్, గోవా, ఝార్ఖండ్, మహారాష్ట్ర, మేఘాలయ, ఒడిశా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లలో అన్ని కేసుల్లో మూడు సంవత్సరాలకు పైగా పెండింగ్‌లో ఉన్నవి 40% కంటే ఎక్కువ నమోదయ్యాయి.

**• పోలీసులు:**

జనాభాకు సివిల్ పోలీసులు: జాతీయంగా 831 మందికి 1 సివిల్ పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్నారు

**• జైళ్లు:**

వైద్య అధికారులు: భారతదేశంలో 573,220 మందికి పైగా జైలు ఖైదీలకు 740 మంది వైద్య అధికారులు మాత్రమే ఉన్నారు. ఇది సగటున 775 మంది ఖైదీలకు ఒక వైద్యుడు. అన్ని జైళ్లలో 25 మంది మనస్తత్వవేత్తలు/మానసిక వైద్యులు మాత్రమే అందుబాటులో ఉన్నారు.

**మౌలిక సదుపాయాలు**

- CCTVలు: దాదాపు 17% పోలీస్ స్టేషన్లలో ఒక్క CCTV కూడా లేదు. 10 పోలీస్ స్టేషన్లలో దాదాపు మూడు పోలీస్ స్టేషన్లలో మహిళా హెల్ప్ డెస్క్‌లు లేవు.
- **ఆక్యుపెన్సీ:** 56% (724 జైళ్లు) 100% సామర్థ్యం కంటే ఎక్కువగా ఉన్నాయి, దాదాపు 20% (262 జైళ్లు) 150%-250% మధ్య ఆక్యుపెన్సీ రేట్లను నమోదు చేస్తున్నాయి**. దేశంలోని 176 జైళ్లలో 200% కంటే ఎక్కువ ఆక్యుపెన్సీ రేటు నమోదైంది**
- **విచారణలో ఉన్న ఖైదీలు**: అరుణాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్ మినహా, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో విచారణలో ఉన్న ఖైదీల జనాభా 60% మించిపోయింది. ఢిల్లీలో అత్యధికంగా విచారణలో ఉన్న ఖైదీలు ఉన్నారు, జైళ్లలో 91% మంది విచారణలో ఉన్న ఖైదీలు ఉన్నారు.